సూర్య
www.suryaa.com
08 Aug 2025 - Page 5

# ఎస్బిఐ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**● ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ ● ఆర్బిఐ ముత్యాల జ్ఞాన సుప్రభాత్, జనరల్ మేనేజర్ సతీష్ కుమార్**




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్బిఐ అధికారులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 07):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే సేవలు మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆర్బిఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, ఆర్బిఐ ముత్యాల జ్ఞాన సుప్రభాత్, జనరల్ మేనేజర్, సతీష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల పరిధిలోని ఇప్పాయిపల్లిలో ఎస్బిఐ ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని చెప్పారు. వయోపరిమితి 18-50 వరకు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం రూ. 20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుంది అన్నారు. వయోపరిమితి 18-70 సంవత్సరాలలోపు వారు అర్హులు, అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడి, వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజనాలు పొంది వయోపరిమితి 18-40 సంలు అని తెలిపారు. మరిన్ని ఎస్బిఐ సేవలు ఖాతాదారులు సద్విని యోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎస్బిఐ ఎన్ డబ్ల్యు టు ఎల్ హెచ్ ఓ హైదరాబాద్ వినోద్ కుమార్, కస్తూరి డీజీఎం ఛానెల్ మేనేజ్మెంట్ నితిన్ కుమార్, రీజనల్ మేనేజర్, ఎస్బిఐ వికారాబాద్ విద్యాధర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఛానల్ మేనేజ్మెంట్ ఏవో సికింద్రాబాద్ సత్య ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వికారాబాద్ జిల్లా బానోత్ యాదగిరి, చీఫ్ మేనేజర్, మండల మినీ బ్యాంక్ నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

